పాలీసెట్-2024 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 27వ తేదిన జరగనున్న పాలీసెట్-2024 పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల జిల్లా సమన్వయకర్త సీహెచ్ జ్యోతి తెలిపారు. మంగళవారం ఈ ఆమె మీడియాకు వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహ ణ కు కడపలో తొమ్మిది కేంద్రాలతోపాటు ప్రొద్దుటూరులో ఏడు కేంద్రాలు కలిపి మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయా కేంద్రాలలో 7838 మంది అభ్యర్థులు హాజరవుతుఉన్నారన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా చేరుకోవాల్సి ఉంటుందని, హాల్ టిక్కెట్, బాల్ పాయింట్ పెన్ను, 2బీ పెన్సిల్, ఎరైజర్, షార్పనర్ మాత్రమే తమతో తెచ్చుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ల, క్యాలిక్యులేట ర్లు, ఇతర ఎలక్ట్రానిక్ సంబంధిత పరిక రాలు పరీక్షా కేంద్రం లోని అనుమంతిచేది లేదన్నారు.అలాగే కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, వడబెబ్బ ఎదుర్కొవ డానికి అవసరమైన మందులు ఆయా శాఖ అధికారుల సహాయంతో బస్సు సౌకర్యం సమకూర్చుతున్నామ న్నారు. ఉదయం 11 గంటల తర్వాత విద్యార్థులను అనుమతించేది లేదని ఆమె వివరించారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 24, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

విశాలాంధ్ర- కడప : ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.15 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ: ఒంటిమిట్ట కోదండ రామస్వామి రథోత్సవ సందర్భంగా శ్రీ నాగుల వీరభద్రయ్య బ్రాహ్మణ

-2లో

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- సమయపాలన పాటించడం ప్రతి ఉద్యోగి బాధ్యత
- వైవియులో వీసీ పలు విభాగాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలోని పలు పరిపాలన విభాగాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన పరిపాలన భవనంలో ఉన్న ఇంటర్నల్ క్వాలిటీ అస్సురెన్స్ సెల్ డైరెక్టర్, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరెక్టర్, ప్రిన్సిపల్ కార్యాలయ పరిపాలన విభాగం, ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయాలకు ఉపకులపతి ఆచార్య సుధాకర్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అటెండెన్స్, సిఎల్, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు, వాటిని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యోగులందరూ కార్యాలయంలో సమయపాలన పాటించాలని, పనివేళల్లో సీటులో కనిపించకపోతే, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యాలయానికి సక్రమంగా రాని ఉద్యోగులకు జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. అలాగే స్వీకరించిన అన్ని ఫైళ్లను అదే రోజు ప్రాసెస్ చేసి క్లియర్ చేసేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. బాధ్యతారహితంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఉద్యోగులందరూ

-2లో

తోడేళ్లు అన్నీ ఏకమైనా...

మళ్లీ సిఎం పీఠంపై జగనన్నే

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తోడేళ్లు అన్నీ ఏకమైనా మళ్లీ సిఎం పీఠంపై జగనన్నే అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నామినేషన్ వేసిన తరువాత మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము చేసిన అబివృద్ది ని ధైర్యంగా ముందుకు వచ్చి చెబుతున్నామన్నారు. ఈ ఎన్నికలలో తోడేళ్లు కూటమికి ఘోర పరాభవం తప్పదన్నారు. జగనన్నతోనే సామాజిక న్యాయం లభించిందన్నారు. ఎన్నికల్లో 99 శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట మీద నిలబడ్డామన్నారు. జగనన్నతోనే

-5లో

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి పాలన నచ్చకనే ప్రతి గ్రామంలో వైసీపీ నాయకులు టిడిపి లోకి వస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని తిమ్మసముద్రం గ్రామ పంచాయతీలో కూటమి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. భాజపా పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఐదు సంవత్సరాలలో గ్రామపంచాయతీలో ఏ ఒక్క అభివృద్ధి పనికి శిలాఫలకం వెయ్యలేదని ఓటర్లకు తెలియజేశారు. ఏ ఒక్క ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సదుపాయాన్ని కల్పించలేని ప్రభుత్వం అవసరమా అని ప్రజలను తెలియజేశారు. రానున్న ఎన్నికలు అభివృద్ధి నిరోధకునికి, అభివృద్ధి ప్రదాతకు మధ్యన పోటీ జరుగుతోందని మాట్లాడారు. అభివృద్ధి చేసే చంద్రబాబు నాయుడుకు అండగా నిలవాలని అభ్యర్థించారు.

అనంతరం కుంటల ముందర గ్రామపంచాయతీకి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరారు.అలాగే వైకాపా సీనియర్ నాయకుడు జయరాం నాయుడు,మారుతి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,చప్పిడి రమేష్ నాయుడు, రామనాథ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, మాజీ దామోదర్ నాయుడు, వెంకటేశ్వర్ నాయుడు,సత్యం నాయుడు, జయరాం నాయుడు, సుబ్బారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 6 వ వార్డుకు చెందిన ముస్లిం మైనారిటీ వైకాపా నాయకులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపా లో చేరిక మైదుకూరు మున్సిపాలిటీ 6 వ వార్డుకు చెందిన వైకాపా ముస్లిం మైనార్టీ నాయకులు కాటా ఖలీల్, మటన్ సెంటర్ అమీర్, జాఫర్ హుస్సేన్, బిర్యానీ హోటల్ ఇర్ఫాన్, మెకానిక్ షరీఫ్ తదితరు వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,ధనపాల జగన్ తో పాటు సీనియర్ తెదేపా ముస్లిం నాయకులు, తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.కొత్తపల్లిలో టీడీపీలోకి పలువురి చేరిక

విశాలాంధ్ర – వేముల : వేముల మండలంలోని వి కొత్తపల్లి గ్రామం లో మంగళ వారం పులివెం దుల తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఆధ్వర్యంలో పేర్ల గంగులగారి మల్లారెడ్డి వారి కుటుంబం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారిని బీటెక్ రవి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బ్రహ్మయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ బొగ్గుల విజయభాస్కర్ రెడ్డి, పిబీవీ రమణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివరాం రెడ్డి, తులసిరెడ్డి, గజ్జల సుబ్బారెడ్డి, పోరెడ్డి బ్రహ్మం రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కిషోర్ సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర -గుర్రంకొండ: మండలం లోని వైసీపీ కార్యకర్త లు మంగళ వా రం కిషోర్ కు మార్ రెడ్డి సమ క్షంలో ఉమ్మడి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో లో చేర్చిన వివిధ పథకాల కు ఆకర్షితులై నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి గెలిపించు కోవాలని దృఢ సంకల్పంతో టిడిపిలో చేరినట్టు ప్రకటించారు. చేరిన వారిలో ఆదినారాయణ, ఇటుకుల శంకర ,శ్యామల నాయక్ ,పర్వేజ్, రాజా, రెడ్డి శేఖర్, మోహన్ నాయక్, ఆనంద్, ప్రసాద్, బాబ్జాన్, అస్లాం ఫారుక్ నాయిని చలపతి, చేరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఏజాజ్ అహ్మద్, నక్క సతీష్ మూర్తి రావు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటేస్తే ఇంటికే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గంగి రెడ్డి పల్లె, వీరబ్రహ్మేంద్ర నగర్, బసాపు రం, డి.నేలటూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లె అశోక్ కుమార్ రెడ్డి(బాబ్జీ) ఇంటింటి ప్రచారం చేపట్టి తన తండ్రి రఘురామిరెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపిం చాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు ఇంటికే వస్తాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, మేకల రత్నకుమార్ యాదవ్, నేలటూరు సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్డపేటి సుబ్రమణ్యం, రాజానాయుడు, మన్యం శంకర్‌రెడ్డి, కొండా వెంకట్రామిరెడ్డి, రామగురివిరెడ్డి, జోగయ్య, బండి సుబ్బరాజా, సిద్ధారెడ్డి రమణారెడ్డి, అలీవర్ పాల్గొన్నారు.

సిద్దవటంలో వైసీపీ ప్రచారానికి విశేష స్పందన

విశాలాంధ్ర-సిద్దవటం : గడప గడపకూ సంక్షే మమే వైసీపీ ధ్యేయమని నవరత్నాలను వివరి స్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలకేంద్ర మైన సిద్దవటంలో వైసీపీ ప్రచారానికి విశేష స్పందన లభించింది. సిద్దవటం ఎగువపేట, బ్రాహ్మణ వీధి, ఆకుల వీధి, గాంధీ వీధిలో మంగళవారం వైసీపీ చేపట్టిన ఇంటింటి ప్రచారం బాణా సంచా పేలుళ్లతో హోరెత్తింది. నవరత్నాలను వివరిస్తూ సిద్దవటం మండల వైసీపీ ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్ రెడ్డి లు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలా ధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, సీనియర్ నాయకులు టక్కోలు క్రిష్ణారెడ్డి, కో –ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూ ర్, వైసీపీ నాయ కులు ఆలం గోపాలస్వామి, హిదాయతుల్లా, కనగాల నరసింహ రావు, సుబ్రహ్మ ణ్యం, షేక్. సలీం, మాజీ కో– ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, జ్యోతి లక్ష్మీరెడ్డి, కొంగా లక్ష్మీరెడ్డి, మాచనూరు సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, ఆలం క్రిష్ణ చైతన్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, మండల పట్రా సంఘం కన్వీనర్ కాడే వెంకట రమణ, ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, కే.వి సుబ్బయ్య, కొత్తమద్ది ప్రదీప్ సాగర్, వంతాటిపల్లి జేసీఎస్ కన్వీనర్ పాల కొండారెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, షేక్. గౌస్, మండపల్లి విజయ్, బొగ్గిడి మల్లేశ్వర్ రెడ్డి, వలిచాన్, పాలకొం డ్రాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : ఎంపీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర – మైదుకూరు : దువ్వూరు పట్ట ణం లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఇంటింటికి నిర్వ హించి అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని అకాండ మెజారిటీతో గెలుపించాలని కోరారు. మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయం లో మనంవేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి, భరోసా కల్పించేలా ఉండాలి. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది. వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు ప్రసరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు–నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది. వైయస్ ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం అందుతోంది. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న శెట్టిపల్లె రఘురామిరెడ్డి మరియు కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్, భారీగా పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గంలోని పలు ఎంపీపీలు, జడ్పిటిసిలు సర్పంచులు ఎంపిటి సిలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి వైసీపీలో 150 కుటుంబాలు చేరికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తెచ్చి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవా ల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా తెలిపారు. కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున వైసీపీలో చేరారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ సేవ చేసిన సీనియర్ నేతలను వై ఎస్ షర్మిల పక్కన పెట్టిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసిసి కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య తన పదవికి రాజీనామా చేసి తన సతీమణితోపాటు వైసీపీ కండువా కప్పుకున్నారు. తనతో పాటు దాదాపు 100 కుటుంబాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా, వారికి డిప్యూటి సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబులు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో అర్హత కలిగిన లబ్ధిదారులనికి న్యాయం జరిగిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పేద వర్గాలు సుఖ సంతోషాలతో ఉండాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలన్నా జగనన్న ముఖ్యమంత్రిని కావాలన్నారు. ప్రస్తుతం పార్టీలో చేరిన జకరయ్య స్థాయిని గుర్తించి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమకానికి సిఫార్సు చేస్తున్నామన్నా రు. అనంతరం జకరయ్య మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూసి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా ఉంటున్న సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ షర్మిల పిసిసి అధ్యక్షులుగా వచ్చాక ఏకపక్ష ధోరణి నిర్ణయాలు ఎక్కువయ్యాయని ఆమె పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, దళితులతో మాట్లాడేలేని ఆమె రాజశేఖర్ రెడ్డి కూతురు ఎలాఅవుతాది అలాగే తులిసి రెడ్డి ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ కడప లో ఏదోగతిపాలుఅవుతుందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సోషియల్ బోర్డు చెర్మన్ పులి సునీల్ కూమార్, డిప్యూటీ మేయర్ బండి నీతానందరెడ్డి, కార్పొరేటర్లు, పలువురు వైసీపీ నేతలు, మహిళలు, స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు పాలొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర–(బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించారు. ప్రైవేటు పాఠశాలల కు ధీటుగా విద్యా బోధనలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కందిమల్లాయిపల్లె, బాలికల ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలను సాధించారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధి లోని 26వ వార్డులో వార్డ్ ఇంచార్జ్ పాలగిరి ఖాజా 5వ రోజు ఎమ్మెల్యే రాచమల్లుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధిని అదేవిధంగా ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు ప్రసాద్ రెడ్డిని, ఎంపిగా అవినాష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు సారథ్యంలో పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని మరొక్క సారి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో చౌరెడ్డి, అశ్వత్‌రెడ్డి, ఫఖర్‌దీన్, వెంకటేష్, ఖాదర్, లక్ష్మి, సుబ్బమ్మ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

... రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి) అన్న సత్రం ట్రస్ట్, శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి కడప మరియు హిమ వర్షిణి ఫౌండేషన్ కడప ఆధ్వర్యంలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ, పానకము, మినరల్ వాటర్ ని వేలాది మందికి అందించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సేవామూర్తులు శ్రీ నాగుల వీరభద్రయ్య బ్రాహ్మణ అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు శ్రీ నాగుల రాంప్రసాద్, హిమ వర్షిణి ఫౌండేషన్ అధ్యక్షులు గుండ్ల కొండ విజయలక్ష్మి, గుండ్లకొండ రవి, శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి అధ్యక్షులు రెడ్డి లక్ష్మణ్, సభ్యులు వెంకట సురేష్ బాబు, బద్రి, దామోదర్,బంధువులు పాల్గొన్నారు.

..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి) క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సమయస్ఫూర్తి పాటిస్తూ యూనివ ర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏడాది కాలంలో పలు అంతర్గత శిక్షణల ద్వారా ఉద్యోగుల నైపుణ్యత పెరిగి రికార్డుల నిర్వహణ మెరుగైందని సంతృప్తి వ్యక్తం చేస్తూనే పరిపాలనపరంగా అభివృద్ధికి, సుపరిపాలనకు మరింతగా పాటుపడాలని ఉపకులపతి కోరారు.

స్టేట్ టాపర్‌గా నిలిచిన మదనపల్లి విద్యార్థిని శ్రావణి

విశాలాంధ్ర-మదనపల్లి : 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మదనపల్లికి చెందిన జర్నలిస్ట్ శ్రీనివాసులు కుమార్తె జానం.శ్రావణి ప్రతిభ కనబరిచింది. స్థానికంగా వున్న శ్రీ చైతన్య ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న శ్రావణి సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచింది. జర్నలిస్ట్ కుటుంబానికి చెందిన విద్యార్థిని పది ఫలితాల్లో ప్రతిభ చూపడంతో స్కూల్లోని ఉపాధ్యాయులు, హెచ్ ఎం, స్థానికులు విద్యార్థినిని అభినందించారు.

మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలుపుకోసం ప్రచారం

విశాలాంధ్ర-మదనపల్లి: కాంగ్రెస్ పార్టీ మదనపల్లి అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డీకి ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులతో కలసి 32 వ వార్డులో ఇంటింటికి వెళ్ళి మదనపల్లి కాంగ్రెస్ నేత పీలేరు కన్వీనర్ ఎస్. రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి చెందాలన్నా, దేశభవిష్యత్తు మారాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పీరా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా జయసింహ

విశాలాంధ్ర-మదనపల్లె: చిప్పిలి ఫోనుటిపాళ్యం గ్రామ నివాసి ఎస్. జయసింహ తండ్రి నరసింహులు అభ్యర్తి 164 మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థి 164 మదనపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి తమ నామినేషన్ పత్రములు మంగళవారం అందజేశారు

ఇండిపెండెంట్ అభ్యర్థిగా జనార్ధన్ నామినేషన్

విశాలాంధ్ర-మదనపల్లి: అమ్మచెరువుమిట్ట నివాసి రాయదుర్గం జనార్ధన తండ్రి వెంకటరమణ అభ్యర్థిగా మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా మాదిని భాస్కర్

విశాలాంధ్ర-మదనపల్లి: రామారావు కాలనీ నివాసి మాదిని భాస్కర్ లేట్ ఎం, గంగులప్ప 164 మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా జై భారత్ నేషనల్ పార్టీ తరఫున 164 మదనపల్లి నీయోజకవర్గం రిటర్నింగ్ అధికారి వారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు నియోజక ˊవర్గంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినే షన్లు దాఖలు చేశారు.వైసిపి తరపున ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కూటమి అభ్యర్థిగా అరవ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ తరపున గోసాలదేవి, స్వతంత్ర అభ్యర్థులుగా నగిరిపాటి మహేశ్వర, చెన్నూరు సుబ్బారావు,దేవరపల్లి మురళి, దామర్ల సిద్దయ్య, తిప్పన దుర్గయ్య,తుమ్మల సురేష్,రెడ్డిపాగ పెంచలయ్య, తాళ్లపాక సుబ్రమణ్యం,కాకి లక్ష్మి సురేష్ తదితరులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్లు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారిణి బి.లీలా రాణికి అందజేశారు.ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసుల వెంట అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,ఏపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఆర్ సి సురేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు తదితరులు పాల్గొని ఇఆర్ఓ కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

టిడిపిని విమర్శించే నైతిక హక్కు జ్వాలాపురంకు లేదు

టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ జనార్దన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిన్న ధర్మవరం లో టిడిపి బ్రాహ్మణ వ్యతిరేకి అంటూ దేవాదాయ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడటం సిగ్గుచేటుఅని టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ జనార్దన్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. టిడిపి ని విమర్శించే నైతిక హక్కు జ్వాలాపురం కు లేదన్నారు. బ్రాహ్మణకార్పొరేషన్ కు వెయ్యి కోట్లు ఇస్తామని బ్రాహ్మణులను నిలువునా నమ్మించి మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసింది వైకాపా ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.బ్రాహ్మణ కార్పొరేషన్ ని బిసి కార్పొరేషన్ లో విలీనం చేసి బ్రాహ్మణులను దగా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని ఏ ఒక్క బ్రాహ్మణుడికి పథకాలు అమలు చేసిన పరిస్థితి లేదనరు. టిడిపి హయాంలో బ్రాహ్మణులకు అమలు చేసిన 12 పథకాలను రద్దు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి అన్నారు.రాష్ట్రంలో బ్రాహ్మణులు, అర్చకులు, పౌరోహితులపై దాడులు జరుగుతున్నా ప్రశ్నించలేని దౌర్భాగ్య స్థితిలో జ్వాలాపురం శ్రీకాంత్ ఉన్నారని విమర్శించారు అటువంటి నీవు టిడిపి ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సకాలంలో వేతనాలు రాక, ఎపుడు వస్తాయో తెలియని దైన్య స్థితిలో దేవాలయ అర్చకులు ఉన్నారని తెలిపారు. బ్రాహ్మణులను వైకాపా ఎం ఉద్దరించందని ఓట్లు అడుగుతున్నావ్ అని ప్రశ్నించారు. దేశంలో మొదటిసారి బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుదే అన్నారు. వేలాది కుటుంబాలకు టిడిపి హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా లబ్ది చేకూరిందనరు. బ్రాహ్మణ్యాన్ని వైకాపాకి తాకట్టు పెట్టిన జ్వాలాపురం శ్రీకాంత్ దే అన్నారు. బ్రాహ్మణులను ఓట్లు అడిగే నైతికత వైకాపా కోల్పోయిందనరు. ఎన్నికల్లో వైకాపాకు బ్రాహ్మణులు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఇప్పటికైనా బ్రాహ్మణులకు మేలు జరిగే కార్యక్రమాలు చేయాలని కోరారు.

బొజ్జ రోశన్నను ఆదరించి గెలిపించండి

మంచూరి సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: ప్రజా సేవకులు మంచి మనసున్న మనిషి ప్రజా సమస్యల పట్ల నిరంతర కృషివలుడు జనం మెచ్చిన నేత దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి గారి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి సహకారంతో బద్వేల్ నియోజకవర్గం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న ను ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకులు మంచూరి సూర్యనారాయణ రెడ్డి, మరో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విశాలాంధ్ర విలేకరులతో చరవాణిలో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న కి కమలం గుర్తుకు అలాగే కడప ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లు కోరారు. ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యంగా అట్లూరు మండలంలో ఉమ్మడి అభ్యర్థి రోశన్నకి సమీప వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధాపై సుమారు 4000 ఓట్లు మెజార్టీ రావచ్చునని ఉమ్మడి అభ్యర్థికి అట్లూరు మండలంలో ఓట్లు ఎక్కువగా పోల్ అవుతాయని అలాగే తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతొ వైఎస్ఆర్సిపి పార్టీకి వణుకు పుట్టిందన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో బొజ్జ రోశన్న నుగెలిపించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బొజ్జ రోశన్నను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ ఆన్లైన్ మోడల్ టెస్ట్‌కి విశేష స్పందన

విశాలాంధ్ర-మదనపల్లి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మదనపల్లి

డివిజన్ సమితి ఆధ్వర్యంలో 22న సోమవారం రోజు నిర్వహించిన ఎంసెట్ ఎంపీసీ ,బైపీసీ చదివిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆన్లైన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ స్థానిక మదనపల్లి పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో ఎంసెట్ శిక్షణ తీసుకున్నటువంటి విద్యార్థులకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంసెట్ ఆన్లైన్ టెస్ట్ విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఆ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య అన్నమయ్య జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత, కో కన్వీనర్ గంగారాని, ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి కమలాకర్ నాయకులు శ్రీకాంత్, పవన్, శ్రీనాథ్, జస్వంత్, దినేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గూటికి చేరిన మల్లారెడ్డి

విశాలాంధ్ర-వేముల : మండలంలోని కొత్తపల్లికు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి రెండు రోజుల క్రితం వైసీపీ నేత మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరడం జరిగింది. అయితే మంగళవారం కొత్తపల్లి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు మల్లారెడ్డితో చర్చలు జరిపి టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో తిరిగి టిడిపి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

వైసీపీ నుండి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం ఎర్రగుంట్ల పల్లి పంచాయతీ 7వ వార్డ్ వైస్సార్సీపీ సభ్యులు వేముల శ్రీనివాసులు ఎర్రగుంట్ల పల్లి తెలుగు దేశం నాయకుడు అమరనాధ రెడ్డి, టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. తనూజా రెడ్డి మాటలాడుతు నల్లారి కుటుంబం సంక్షేమం,అభివృద్ధికి కట్టుబడి ఉందని, టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అందరికి అనుకూలంగా ఉందని,టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దినచంద్ర రెడ్డి గోవర్ధన్ రెడ్డి,ధర్మరాజు, ప్రభకార్ రాజు,శివకుమార్ రెడ్డి వెంకటరమణ రెడ్డి, లక్ష్మికర్ వేముల ప్రసాద్ పాల్గొన్నారు.

కరోనా కాలంలో ప్రతి పక్ష పార్టీలు ఎక్కడ ?

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పట్టణం పాలెం పాపయ్య విధి 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ ఆధ్వర్యంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వై.యస్.అవినాష్ రెడ్డి, కడప శాసనసభ అభ్యర్థి ఎస్.బి. అంజాద్ బాషా గెలుపు కొరకు గడప గడప తిరిగి ఎన్ఆర్ఐలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ మాట్లాడుతూ కరోనా విపత్తు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల జీవితాలు కరోనా సమయంలో కకావికలం అయిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలిసిన విష యమే. అటువంటి కష్ట సమ యంలో ఏ పార్టీ నాయకులు అయినా ప్రజలకు అందుబాటులో ఉండి వారిని ఆదుకోవాలి తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీ నాయకులు ఏ ఒక్కరైనా మేము ఉన్నామని ప్రజలను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. అవినాష్ రెడ్డి, అంజాద్ బాషాకి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అని మనవి చేశారు. కార్యక్రమంలో వైకాపా కో కన్వీనర్ షా హుస్సేన్, మజహర్ ఖాన్ ఏ, మల్లికార్జున రెడ్డి, ఎస్.యం. ఇలాహి, సాదిఖ్ లీడర్, షరీఫ్, ఇనాయత్, ఫైరోజ్, అన్సర్, జావేద్, షబ్బీర్, సద్దాం ఎక్కువ ఎన్ఆర్ఐ లు భారీగా పాల్గొన్నారు.

ఉజ్వల కెరీర్‌కు కళాత్మక కోర్సులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(డా.వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ).. వివిధ ఫైన్ ఆర్ట్స్, డిజైన్ కోర్సు లను అందిస్తోంది. వీటిల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఏపీ ఉన్నత విద్యామండలి.. ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏడీసెట్)- 2024 నోటిఫికేషన్ విడుదల చేసింది.

అందించే కోర్సులు: బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఇంటీ రియర్ డిజైన్), బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(బీఎఫ్ఏ) ఇన్ పెయింటింగ్/స్కల్ప్చర్/యానిమేషన్/అప్లైడ్‌ఆర్ట్స్/ ఫోటోగ్రఫీ.

అర్హత: 10+2 లేదా ఇంటర్మీడియేట్ (ఎంపీసీ/ఎంఈసీ/ బైపీసీ/ఎంబైపీసీ/సీఈసీ/ హెచ్ఈసీ) లేదా తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి.

రాత పరీక్ష ఇలా: ఏడీసెట్ లో పొందిన ర్యాంక్ ఆధారం గా ప్రవేశం కల్పిస్తారు. బీఎఫ్ఏ, బీ.డిజైన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఒకే ఉమ్మడి ప్రశ్న పత్రం ఉంటుంది. ఆన్ లైన్ (సీబీటీ) విధానంలో ఆబ్జెక్టివ్ పద్ధతిలో పరీక్షను నిర్వహిస్తారు. 100 ప్రశ్నలు-100 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం 120 నిమిషాలు. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ప్రశ్నపత్రం ఉంటుంది.

సిలబస్: జనరల్ నాలెడ్జ్, ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్, అప్లైడ్ ఆర్ట్స్ టెక్నికల్ డిటెల్స్,పెయింటింగ్, స్కల్ప్చర్, యానిమేషన్, ఫోటో గ్రఫీ, డిజైన్ స్కిల్స్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

కెరీర్: ఈ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. ఆర్ట్ స్టూడియోలు, అడ్వర్టైజింగ్ కంపెనీలు, గ్రాఫిక్, ప్రింటింగ్, పబ్లి షింగ్, ఫ్యాషన్ సంస్థలు, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ, టెక్స్టైల్ ఇండస్ట్రీ, ఫిల్మ్ అండ్ థియేటర్, మల్టీమీడియా, యానిమేషన్ తదితర సంస్థల్లో ఉద్యోగా వకాశాలను సొంతం చేసుకోవచ్చు. ఆర్ట్ గ్యాలరీల్లో వీరు తమ ప్రతిభను చాటవచ్చు. ఫ్రీలాన్సింగ్, స్వయం ఉపాధి (వర్క్ షాప్ నడపడం) ద్వారా ఎక్కువ మొత్తంలో సంపాదించుకునే అవకాశముంది. ఎండోమెంట్, ఆర్కియాలజికల్ విభాగాల్లోనూ అవకాశాలు దక్కించుకోవచ్చు.

ఘనంగా రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ అగస్తేశ్వర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రాత: కాలము నుండి స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చ నలు ఉదయం 6గంటలకు విశేషముగా గణపతి నవ గ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండి మహ హోమ ములు ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ. ఛైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వా ములు ,వేద పాఠశాల గురువు శిష్యబృందంతో నిర్వహించారు.

ఇష్టపడి చదివి ఉన్నత స్థానం సంపాదించుకోవాలి

విశాలాంధ్ర-కొండాపురం: విధ్యార్థులు చిన్న తనం నుండే చదువు అంటే ఇష్టం పెంచుకొని చదవాలని, అదేవిధంగా సత్ప్రవర్తనతో మెలగాలని, అందరితో స్నేహపూర్వంగా నడుచుకోవాలని కొండాపురం సీఐ, ఎస్ఐలు వేణు గోపాల్, యోగేంద్ర పేర్కొన్నా రు. కొండాపురంలోని ప్రభాకర్ రెడ్డి, పావనీల కుమారు డు సాయి గౌతమ్ రెడ్డి కడపలోని చైతన్య స్కూల్‌లోని కె-6 బ్రాంచ్ నందు చదువుతూ నిన్న వెలువడిన 10వ తరగతి ఫలితాలలో 593 మార్కులతో పాఠశాల బ్రాంచ్ లో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ సాధించి నందుకు కొండా పురం ఎస్ఐ యోగేంద్ర సిబ్బందితో కలిసి ఇంటికి వెళ్లి విధ్యార్థికి బహుమతి అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టు దల, క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యం నెరవేర్చు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శంకర్‌రెడ్డి, నాగేంద్ర, రమణ, శివారెడ్డిలు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంలో త్రీడీ రోబోటిక్ ల్యాబ్ సదుపాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కే.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో భారతదేశం లో రెండవ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లార్జ్ స్కేల్ రోబోటిక్ ఎఫ్.జి.ఎఫ్ త్రీ-డీ ప్రింటింగ్ ల్యాబ్ ను ఇండియాలో దిగ్గజ సంస్థ వయోలా సైంటిఫిక్ నీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మరియు ప్రముఖ బహుళ జాతీయ సంస్థ జి.ఎన్.డి సొల్యూషన్ (బెంగళూరు) వారి కొలాబరేషన్ తో రోబోటిక్ "ఫ్యూజ్డ్ గ్రాన్యులేట్ ఫ్యాబ్రికేషన్" త్రీ-డి ప్రింటింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారు, మాట్లాడుచూ భారతదేశంలో వివిధ పరిశ్రమలలో విస్తృత శ్రేణిలో ప్రాచుర్యం సంతరించుకున్న ఈ రోబోటిక్ త్రీ-డీ ప్రింటింగ్, పరిశోధన, నిర్మాణరంగం, వాహనాల యంత్రాల తయారీ, ఏరోస్పేస్ ఆటోమోటివ్ వాహన భాగాలు, నమూనాలు, మరియు వాహనాలను సృష్టించడం కోసం ఆటోమేటివ్ పరిశ్రమలో పెద్ద స్థాయిలో ప్రయోజనం పొందవచ్చునని, మెరైన్, ఆర్కిటెక్చర్, కళాకారులు మరియు శిల్పులు, శిల్పాలను రూపొందించడానికి, వైద్యరంగంలో వైద్య పరికరాలను ఉత్పత్తి చేయుటలో విప్లవాత్మక మార్పు కలుగజేస్తుందని తెలియజేస్తూ, దీని ద్వారా తక్కువ సమయంలో వేగవంతమైన ఉత్పత్తి, వినూత్న డిజైన్ సౌలభ్యాన్ని భర్తీ చేయడంలో సహాయపడుతుందని తెలుపుతూ, విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక సదుపాయం కల్పించామన్నారు. కళాశాలలో రోబోటిక్ త్రీ-డీ సదుపాయం ఏర్పాటు చేయడం పట్ల కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ గారు, వైస్ ఛైర్మెన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా సీతారామ లక్ష్మణ కళ్యాణం

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం కడపాయ పల్లె ఎస్సీ కాలనీలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సీతారామ లక్ష్మణ మూలవిరాట్ విగ్రహాలకు వైభవంగా కళ్యాణం చేశారు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలకు జనసేన నాయకులు కృష్ణ 20 వేల రూపాయలు సహాయం చేశారని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు. శ్రీరామనవమి ఉత్సవ కార్యక్రమాలకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాత్రి 8 గంటల నుండి సీతారామ లక్ష్మణ మూలగూడ టు విగ్రహాలను గ్రామోత్స వం చేస్తున్నామని ప్రతి ఒక్కరూ స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు.

కూటమి గెలుపు ఖాయం

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : నియోజకవర్గంలో కూట మి గెలుపును ఆపడం ఎవరి తరం కాదని నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి హెచ్చరించారు. నియోజక వర్గంలోని నాయకులను, కార్యకర్తలను మహిళా నాయకు రాల్లను కలసి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు కే సాధ్యం అంటూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు.తెలుగుదేశంపార్టీ హయాంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి,కూటమి అభ్యర్థులను గెలిపించుకొని ప్రగతికి బాటలు వేయాలని ఓటర్లను కోరారు.ఎప్పటికప్పుడు ప్రత్యేక వ్యూహం రచిస్తూ తనకున్న అపారమైన అనుభవంతో ముందుకు పోతున్నారు.మరోక పక్క రూపానందరెడ్డి, సతీమణి వరలక్ష్మి, తనయుడు సాయికిషన్ రెడ్డి, సతీమణి శిరిష రెడ్డి తదితరులు రంగప్రవేశం చేసి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.ముక్కా రూపానందరెడ్డి నియోజకవర్గంలోని ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సాధించారు.మరో పక్క ఆయన అనుచర వర్గం బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.

ఊరికి వెళుతున్నారా..జర జాగ్రత్త !

పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వండి-ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను ఉపయోగించుకోవాలని వినతి

అప్రమత్తంగా ఉండాలని సీఐ ఈశ్వరయ్య సూచన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వేసవి మొదలైంది.. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇచ్చేశారు.. వేసవిలో చాలా మంది వారి వారి బంధువుల ఊర్లకు వెళతారు ఇంకొందరు పిల్లలతో కలిసి విహారయాత్రలకు వెళుతుంటారు ఈ క్రమంలో ఇళ్లకు తాళాలు వేసి వారం-పది రోజుల పాటు స్వస్థలాలకు రాని పరిస్థితి ఉంటుంది. ఎండలు మం డిపోతున్నాయి. సాయంత్రం 6గంటల వరకు ఎండల తీవ్ర త తగ్గడం లేదు. రాత్రిళ్లు చల్లని గాలి కోసం ఆరుబయట నిద్రించేవారు చాలా మంది ఉన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు చిన్నపాటి అప్రమత్తత అవ సరం. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించుకుంటే ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుంది..లేదంటే దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకొని వెళతారు జాగ్రత్త అని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. చోరీల నివారణకు పోలీసుశాఖలో లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌ను (ఎల్‌హెచ్ఎంఎస్) అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌లో పనిచేసే సీక్రెట్ కెమెరా ద్వారా పోలీసులు చోరీలను నివారించే ప్రయత్నం చేస్తున్నారు. ముందు ఈ యాప్‌ను స్మార్ట్ ఫోన్‌లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వచ్చినప్పుడు యాప్‌లో రిక్వెస్ట్ ప్రొటెక్షన్‌ను క్లిక్ చేస్తే వారి పరిధిలోని పోలీసుస్టేషన్‌కు మెసెజ్ వెళుతుంది. కొన్ని నిముషాల్లో పోలీ సులు ఆ ఇంటికి వచ్చి ని ఘా కెమెరాను అమరుస్తారు. ఈ నిఘా కెమెరా యజమాని మొబైల్‌తో పాటు పోలీసు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తారు. తాళం వేసిన ఇంట్లోకి ఎవరైనా దొంగలు ప్రవేశించి కెమెరా ముందుకు వెళ్లగానే యజమాని సెల్‌కు, పోలీసు కంట్రోల్ రూమ్‌కు మెసేజ్ వెళ్లి అలారం మోగుతుంది. దీంతో కొన్ని క్షణాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని పట్టుకుంటారు.

పోలీసులకు సహకరించండి- సీఐ: వేసవిలో చోరీలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య సూచిస్తున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌తో మేమే నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి దొంగల ఆటకట్టిస్తాం, బంధువుల ఊర్లకు, విహార యాత్రలకు వెళ్లాలనుకుంటే ఇంట్లో ఒకరు ఉండేలా చూసుకుంటే మంచిది. ఇలా కాకపోతే తాళం వేసిన ఇంటి బయట రాత్రి వేళల్లో లైట్లు వెలిగేలా చూడాలి.ఇంట్లో నగదు, ఆభరణాలు పెట్టవద్దని ఆయన తెలియజేస్తున్నారు.

28వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో కౌన్సిలర్ పాత కోట వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధితో పాటు ప్రొద్దుటూరులో తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. మీకు మీ కుటుంబానికి మేలు జరిగిఉంటేనే మమ్మల్ని ఆశీర్వదించాలని అన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డినే అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చి తిరిగి మళ్లీ మీ ముందుకు వస్తున్నామని తమను ఆశీర్వదించాలని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి అయితేనే రాష్ట్రం అన్ని విధాల ముందుకు వెలుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ బంగారురెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

31వ వార్డు క్రిస్టియన్ లైన్ పరిధిలో వైఎస్ ప్రమీలమ్మ ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని 31వ వార్డు పరిధిలో మంగళవారం మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని ఆమెతో పాటు కౌన్సిలర్ అరకట వేముల దేని, సివిల్ సప్లేయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి,కన్వీనర్ మోటా రాజశేఖర్, కోలా ప్రసాద్ గారు, ప్రశాంత్, సామాలూరు రాజా, మిగిలిన కార్యకర్తలు కోరారు. అలాగే ఇదే రోజు 27వ వార్డు పరిధిలో వైఎస్ ప్రమీలమ్మ ఇంటింటా ప్రచారం చేశారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ హఫీజ్ గారు కౌన్సిలర్ రజియా, భార్గవి గారు వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు , ప్రశాంత్, సామాలూరు రాజా పద్మ నాబా రెడ్డి చలపతి, జిల్లా యువజన కార్యదర్శి వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరదకు మద్ధతుగా ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి మద్ధతుగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వరదరాజుల రెడ్డి సోదరు లు నంద్యాల భార్గవరెడ్డి, నంద్యాల ప్రసాద్‌రెడ్డి, నంద్యాల హనుమంత రెడ్డిలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు వార్డులో ప్రతి ఇంటికి వెల్లి మేని ఫెస్టోలోని సూపర్ సిక్స్ పధకాలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని, ఎంపీగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టాలని కోరారు. శాంతియుత ప్రొద్దుటూరు వరదరాజు ల రెడ్డితోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, తలారి రమేష్, చిన్న సునీల్, స్వరాజ్, శివారెడ్డి, ప్రసన్న, సునీల్, శ్రీనివాసుల రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాలు భోగాల లక్ష్మినారాయ ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర-లింగాల: జగన్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని లింగాల మండల వైసీపీ మండల ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి అన్నారు. లింగాలలో మంగళవారం ఆయన వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాబోవు ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కావున జగన్, అవినాష్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు ,కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి హెల్పింగ్ మైండ్స్ దహన సంస్కారాలు

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె జిల్లా ఆసుపత్రి ఐసీయూలో ఓ వృద్ధ మహిళ మృతి చెందింది. కర్ణాటక కేజీఎఫ్ చెందిన రామస్వామి భార్య తాయమ్మ (70) గత కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగా లేక వచ్చేసి మదనపల్లె పట్టణంలో ఉండేది. ఆమె అనారోగ్యానికి గురి కావడంతో పది రోజుల క్రితం జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఐసీయూలో చికిత్స పొందుతూ వృద్ధ మహిళ మృతి చెందింది.దహన సంస్కారాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఆత్మ బంధువులు గా దహన సంస్కారాలకు అయ్యే పూర్తి ఖర్చు భరించి, అంబులెన్స్ మాట్లాడి,హిందు సాంప్రదాయబద్ధంగా ఆమె దహన సంస్కారాలు టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ సాదిక్ అలీ సమక్షంలో నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం కరోనాతో పోరాడుతూ తనువు చాలించిన 917 కరోనా మృతదేహాలను వారి వారి మత సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం. మహిళ దహన సంస్కారాలు నిర్వహణలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థ సభ్యులు ఆనంద్,కిరణ్,సైదు, ఖాజా, సమీర్ పాల్గొన్నారు.

అరటి రైతులను ఆదుకున్నది జగనన్నే

విశాలాంధ్ర-పులివెందుల: అరటి రైతులను అన్ని విధాల ఆదుకున్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, లింగాల మండల వైసీపీ ఇన్‌చార్జి వైయస్ అభిషేక్ రెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక విజయ గార్డెన్లో అరటి వ్యాపారులు, కార్మికులు అరటి వ్యాపారు లు మహేశ్వర్ రెడ్డి, రామచంద్రరావు, రాధాకృష్ణ, రాజ గోపాల్ రెడ్డిల తోపాటు వందమంది అరటి వ్యాపారులు, సుమారు 2000 మంది అరటి కార్మికులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ముఖ్యంగా కరోనా కాలంలో అరటి రైతులకు చేదోడు వాదోడుగా నిలిచి లాక్ డౌన్ లో అరటి రైతులను ఆదు కొనే ఉద్దేశంతో ప్రభుత్వమే అరటికాయలను కొనుగోలు రైతులను ఆదుకున్న ఏకైతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా అరటి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పులివెందుల పట్టణ శివారులోని బ్రాహ్మణ పల్లి సమీపంలో అరటి రైతుల కోసం కోల్డ్ స్టోరోజిని నిర్మించిన ఘనత జగనన్న కె దక్కుతుందన్నారు . అలాగే పులివెందులలో అరటి పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే అరటి కార్మికుల కోసం బీమా సౌకర్యాన్ని కల్పించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. అరటి కార్మికులు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో భీమా సౌకర్యా న్ని కల్పించి ఆదుకోవాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తిచేశారు.

... మళ్ళీ సీఎం పీఠంపై జగనన్నే

(మొదటి పేజీ తరువాయి) పేద, బడుగు బలహీను వర్గాల జీవితాలలో వెలుగు నింపామన్నారు. ప్రచారాలలో ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు కౌరెడ్డి శిద్దయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాదినేని వెంకటరెడ్డి, తొండం రాజేంద్ర సింగమాల రాజగోపాల్, వినోద్ కుమార్,మల్లు కృష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, డివి రమణ, రౌఫ్ ఆంజనేయులు, కంపరాజు నాగేంద్రరాజు, తుమ్మల సురేష్, సర్పంచులు నాయని హరికృష్ణారెడ్డి, కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, ఆనాల చంగల్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు- టెంపో ఢీ.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మాధవరం-1 బస్టాండ్ వద్ద మంగళవారం పులివెందుల డిపోకు చెందిన ఏపీ04జెడ్ 0192 సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు చెన్నై నుండి పులివెందులకు వెళ్తుండగా అదే మార్గాన వెళుతున్న మహారాష్ట్రకు చెందిన టెంపో లారీని ఆర్టీసీ బస్సు ఢీకొంది. కడప - చెన్నై జాతీయ రహదారిలోని మాధవరం-1 నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు తెలిసింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డు ప్రమాదంతో బస్సు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ విషయమై సిద్దవటం ఎస్సై మాట్లాడుతూ తమకు ఫిర్యాదు అందితే కేసు నమోదు చేస్తామని, ఇప్పటి వరకు ఫిర్యాదు రాలేదని తెలిపారు.

సీఎం జగన్‌ను మళ్ళీ ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ హరేంద్రనాథ్ అన్నారు. సోమవారం కడప నగరంలోని సంఘం పేట, నకాష్, కాపుగడ్డ, ప్రాంతాలలో ప్రతి కుటుంబాన్ని కలుసుకొని తిరిగి కడప అసెంబ్లీ అభ్యర్థి అంజద్ భాష, కడప ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి, లను గెలిపించాలని ప్రచారం చేపట్టామన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా పరిపాలన జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి లబ్ధిదారునికి నేరుగా అకౌంట్లో అమౌంట్ జమ కావడం వలన ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి ప్రజలు మళ్ళీ జగన్ కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు శివకేశవ, దాసరి శివ, రామకృష్ణ, ఎన్.ఆర్.ఐ కృష్ణ, మాజీ కౌన్సిలర్ స్వర్ణకుమారి ,మాజీ కౌన్సిలర్ శ్రీరాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచ ముఖి ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర -పెద్దమండెం: మండలంలోని కలిచెర్ల గ్రామ బయ్యారెడ్డి వనం దగ్గర నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్ దగ్గర కలిచెర్ల సొసైటీ బ్యాంకు చైర్ మెన్ కడప సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పంచ ముఖి అంజి నీయా స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలకోసం రోడ్ కు దగ్గరగా నిత్యం గాలివేడు గుర్రంకొండ మార్గం లోతిరిగే ప్రజలకోసం మరియు గ్రామ ప్రజలు మహిళలు కు అందు బాటులో ఉండే విధంగా మండలంలోప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ విగ్రహ.ప్రతిష్ట కార్యక్రమం చేశామని సుధాకర్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా తంబళ్ల పల్లి మాజీ వైసార్సీపీ ఎమ్మెల్ల్ పెద్దిరెడ్డి ద్వారకా నాద రెడ్డి మరియు వైసార్సీపీ తాలూకా సీనియర్ నాయకులు చలంకుంటా విశ్వనాథ్ర రెడ్డి మరియు కలికిరి నల్లారీ తిమ్మారెడ్డి మండల ఎంపీ పి పూర్న చంద్రిక జీట్ పీ టీ సీ పీర మ్మమరియు సర్పంచులు విశ్వనాథ్ బయ్యా రెడ్డి భాష విశ్వనాథ్ రెడ్డి గంగు లమ్మ ఎంపీటీసీ లుచలమ కుంట రుక్మా నంద రెడ్డి కోటకా డ పల్లి రవి మరియు మండల వై ఎస్ ర్ సి పి నాయుకులు చంద్రమోహన్ రెడ్డి నిరంజనరెడ్డి తిరుపాల్ నాయక్ రెక్కల కొండ మధు రమేష్ ప్రసాద్ రెడ్డి మరియు ప్రజలు మహిళలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

జంట హత్యలపై కేసు నమోదు

విశాలాంధ్ర-రాయచోటి: వివాహేతర సంబంధం తోనే జంట హత్యల సంఘటన చిన్నమండెం మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకోంది.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నమండ మండలం దిగువగొట్టి వీడు బలిజపల్లెకు చెందిన మహబూనిషా పెంపుడు కుమారుడు మహబూబ్ బాషా దిగువగొట్టి వీడు కమ్మ పల్లికు చెందిన ఆటో రెడ్డయ్య భార్యను రెండు సంవత్సరాల కిందట లేపుకొని వెళ్ళినాడు. అప్పుడు నుంచి ఆటో రెడ్డయ్య కక్ష పెంచుకొని గతంలో కూడా మహాబునిసాపై హత్య ప్రయత్నం చేయడంతో ఆమె తప్పించుకుంది. మరింత కక్ష పెంచుకున్న ఆటో రెడ్డయ్య సోమ మహాబునిస సన్నిహితుడు అయినా డీలర్ చల్లపల్లి వెంకట రాయుడును సోమావారం రాత్రి దిగువగొట్టి వీడు సబ్ స్టేషన్ సమీపంలో ఆటోతో గుద్ది అనంతరం కొడవలితో విచక్షణ రహితంగా నరికాడు.అనంతరం బలిజపల్లి కు వెళ్లి మహాబున్నీసా ఇంటి సమీపంలో కొడవలితో నరికి చంపి పరారయ్యాడు. సంఘటన తెలుసుకున్న చిన్నమండెం పోలీసులు డి యస్ పి మహబూబ్ భాష,సి ఐ తులసి రామ్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మృతుని భార్య సరస్వతి పిర్యాదు మేరకు యస్ ఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కరువు వద్దు..చంద్రబాబు వద్దు

వలస బతుకు మాకు వద్దు..విజయభాస్కర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:గాలివీడు మండలం అరవీడు గ్రామం, పెద్ద మాలపల్లి, సింగంవారి పల్లి, గొల్లపల్లి, దిన్నె మీది హరిజనవాడ లో జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ పర్యటించారు. గ్రామ వాసులతో విజయభాస్కర్ మాట్లాడుతూ జగనన్న ఈ ఐదు సంవత్సరాల ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు కరోనాతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రతి ఇంటికి నెలకు రెండు సార్లు ఉచితబియ్యం ఇచ్చి నెలకు వెయ్యి రూపాయలు డబ్బులు ఇచ్చి నేనున్నానని ధైర్యం చెప్పి కరోనా సమయంలో కూడా అమ్మఒడి ఇచ్చి,ఆసరా ఇచ్చి ,చేయూత ఇచ్చి, నేతన్న నేస్తం ఇచ్చి వాహన మిత్ర ఇచ్చి రైతు భరోసా ఇచ్చి మత్స్యకారుల భరోసా ఇచ్చి ,రజకులు, నాయి బ్రాహ్మణులకు పదివేలు ఇచ్చి అందరికీ మరెన్నో రకాలుగా సంక్షేమాలు అందించి ఆదుకున్న నాయకుడు జగనన్న అన్నారు. ఆనాడు సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించి నవరత్నాల్లో భాగంగా అన్ని సంక్షేమ ఫలాలు ఒక సంవత్సరంలోనే 99% ప్రజలకు అందించిన నాయకుడు దేశ చరిత్రలో ఎవరైనా ఉన్నారంటే భారతదేశంలోని ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే కానీ 2014లో నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేటప్పుడు 600 పై చిలుకు అబద్దాలు చెప్పి అందులో ఒక్కటి కూడ చేసిన పాపాన పోలేదు చంద్రబాబు నాయుడు అన్నారు. కానీ ఈరోజు మళ్లీ అబద్దాలను నెత్తిన పెట్టుకొని మళ్ళీ జనంలోకి వచ్చి తను చెప్పే అబద్దాలే కాకుండ ,తన దత్తపుత్రుడు దగ్గర కూడా అబద్ధాలు పలికిస్తూ కూటమితో నాలుగు పార్టీలను కలుపుకొని ఎలాగైనా గాని జగన్ మోహన్ రెడ్డిని ఓడించి కుర్చీ ఎక్కాలనే అదికార దాహం తో చంద్రబాబు నాయుడు అబద్ధాల ప్రచారం చేస్తూ ముందుకు వస్తున్నాడన్నారు. కానీ మీరెవరేగానే నమ్మవద్దండి. ఆనాడు చంద్రబాబు నాయుడు రైతు రుణాలు మాఫీ చేస్తానని డ్వాక్రారుణాల మాఫీ చేస్తానని బంగారు రుణాలు మాఫీ చేస్తానని ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రతి చదువుకున్న విద్యార్థికి 3000 డబ్బులు ఇస్తానని ఇలా ఎన్నో రకాల అబద్ధాలు చెప్పే అద్భుత అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పట్టించుకున్న పాపాన గాని,మహిళలను పట్టించుకున్న పాపాన గాని,విద్యార్థులు పట్టించుకున్న పాపాన గాని ,ఏనాడు పోయిన నాయకుడు కాదు చంద్రబాబు నాయుడు. కానీ ఈరోజు ఎలక్షన్లో వస్తున్నాయని మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల్ని మోసం చేయడానికి మళ్లీ జనాల్లోకి వస్తున్నాడు.ఆనాడు ఏ విధంగా అయితే బుద్ధి చెప్పామో ఈనాడు అదేవిధంగా మళ్ళీ బుద్ధి చెప్పే చంద్రబాబు నాయుడుని పవన్ కళ్యాణ్ ని తెలంగాణ రాష్ట్రానికి పరిమితం చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

భౌతిక కాయానికి నివాళులర్పించిన టీడీనీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:సోమవారం రోజు రాత్రి చిన్నమండెం మండలం,దిగువగొట్టి వీడు గ్రామం, కమ్మ పల్లెకు చెందిన రాయుడు, ఎగువ బలిజ పల్లె కు చెందిన మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయడంతో వారిని మంగళవారం మార్చురీ నిమిత్తం రాయచోటి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న వారి భౌతిక కాయాన్ని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అత్యకు సమందించి వారి బంధువుల ద్వారా సమాచారం తెలుసు కొన్నారు.ఆయనతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

కర్పూర హారతులు.. గజమాలలు.. గుండెల నిండా జగనన్న అభిమానుల స్వాగత తోరణాలు...

- ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ రమేష్ కుమార్ రెడ్డి లకు జననీరాజనాలు...

యండపల్లె, మాధవరం గ్రామాలలో జోరుగా ప్రచారం...

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: యండపల్లె గ్రామంలోని జంగంరెడ్డి గారిపల్లె, బుడ్డావాండ్లపల్లె, కురవపల్లె, ఎగువ హరిజన వాడల లోనూ, .మాధవరం గ్రామంలోని మద్దెల కుంట,గుట్టక్రిందపల్లె లలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ రమేష్ కుమార్ రెడ్డి లు ప్రచారం నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన...: జగన్ తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ రమేష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కోట్లాది కుటుంబాలకు జగనన్న చేసిన మేలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రజల జ్ఞాపకాన్ని ఏ కూటమి తొలగించలేదన్నారు.అవినీతి రహిత,పారదర్శకత,సంక్షేమ పాలన జగన్ కే సాధ్యమన్నారు. జరుగుతున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపి అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని, ఎంఎల్‌ఏ అభ్యర్థి గా తనను గెలిపించాలని కోరారు. మాజీ ఎంఎల్‌ఏ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రాన్ని 14 ఏళ్ళు పరిపాలించానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు అండ్ కూటమిని ప్రజలు తిరస్కరించడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి జగన్ వల్ల లబ్ది పొందిన ప్రతి అవ్వా తాత,ఇళ్ల లబ్ది దారులు,ఆసరా,చేయూత తదితర ఎన్నో పథకాలు లబ్ధిపొందిన వారు మరలా జగన్ ను సీఎం ను చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పీ టి సి వెంకటేశ్వర రెడ్డి,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్,ఏపీఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,తిరుపాల్ నాయుడు,కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహా రెడ్డి, హరినాథ రెడ్డి , వెంకట్రామిరెడ్డి, ఎర్రబయన్న,శ్రీనివాసులు రెడ్డి, ఉప సర్పంచ్ యర్రయ్య, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, స్టేట్ ఐ టి వింగ్ కార్యదర్శి ధర్మారెడ్డి, అమరనాదరెడ్డి, నల్ల బయన్న, లక్ష్మీరెడ్డి,సుబ్రమణ్యం, దివాన్,గంగిరెడ్డి,శంకర్ రెడ్డి,ఎంపిటిసి విశ్వనాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల పై దాడి సారి కాదు సిద్ధార్థ గౌడ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్రంలోని డ్రైవర్ అందరికీ అండగా ఉంటానని ఉభయ తెలుగు రాష్ట్రాల డ్రైవర్ అధ్యక్షులు సిద్ధార్థ గౌడ్ పేర్కొన్నారు. మంగళ వారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో డ్రైవర్ల పైన దాడులు పెరిగి పోయాయి అన్నారు. గతంలో ఎమ్మెల్సీ డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేయడం జరిగిందన్నారు ఇటీవల కాలంలో రామపురం మండలంలో తెలుగుదేశం పార్టీ రథం డ్రైవర్ పై స్థానిక ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం సరికాదన్నారు. తన పైన కూడా ఈ ప్రాంతంలో అనేకసార్లు కేసులు నమోదు చేశారన్నారు. కనీసం రాయచోటలో వాహనాలకు ఒక స్టాండ్ కూడా ఏర్పాటు చేయక పోవడం బాధాకరమన్నారు గతంలో 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి కలిసి పనిచేశామన్నారు. కానీ నిత్యం డ్రైవర్ల పైన దాడులు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే ఎన్నికల్లో డ్రైవర్లు తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రాయచోటి నియోజకవర్గం నుంచి రాంప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి తమ మద్దతు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు రాము, ఎం నాగార్జున, బాస నాగేంద్ర, సురేష్ పాల్గొన్నారు

రేపు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ పాలీసెట్- 2024 నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం పాలిటెక్నిక్ అభ్యర్థులకు మాక్ పాలీసెట్ నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం .సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి , గాలివీడు ,లక్కిరెడ్డిపల్లి సంబేపల్లి ,సుండుపల్లి తదితర ప్రాంతాల నుండి హాజరుకు పాలిసెట్ విద్యార్థినీ విద్యార్థుల కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత భోజనం, ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రం మొమెంటోలను బహుకరిస్తామని, కావున విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కడప కోర్టులో బాధితుల తరపున సివిల్ కేసు దాఖలు చేసి వారికి అండగా నిలిచినందుకు ప్రతివాదులు న్యాయవాది పి శివ సుధాకర్ పై దాడి చేసి నందుకు నిరసనగా రాయచోటి న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య సహాయ కార్యదర్శి డి. నాగముని విలేకరులతో మాట్లాడుతూ డి .సుహాసిని అనే మహిళ ఇంట్లోకి నీరు పోనివ్వకుండా పైపులు కోసేస్తుండగా ఆమె తరఫున 14.03.2024 న కడప కోర్టులో పి. శివ సుధాకర్ అనే న్యాయవాది సివిల్ కేసులు దాఖలు చేసి ప్రతివాదు లైన సుబ్బమ్మ,హరి, హరి,ప్రసాద్‌లపై ఇంజక్షన్ తీసుకున్నారని అయినప్పటికీ ప్రతివాదులు కోర్టు దిక్కారానికి పాల్పడి వాది సుహాసిని పై దౌర్జన్యం చెయ్యడం ఆగకపోవడంతో కడప ఎస్పీకి ప్రతివాదులపై సుహాసిని ఫిర్యాదు చేసిందని దీని అంతటికి న్యాయవాది శివ సుధాకర్ కారణమని అతనిపై దాడి చేయడానికి గత నెల రోజులుగా ప్రయత్నించి 19.4.2024 సాయంత్రం ఐదు గంటలకు ఎర్రముక్కపల్లి క్రాస్ వద్ద న్యాయవాది జ్యూస్ తాగు తుండగా అతనిపై ప్రతివాదులు సుబ్బమ్మ, హరి, హరి ప్రసాద్,సునీత లు బట్టలు చించి వేసి క్రింద పడేసి దాడి చేశారని దీనితో అతని వెన్నుపూస కూడా దెబ్బతిన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిలో సునీత అనే మహిళ ఉన్నప్పటికీ రాజకీయ పలుకు బడితో పోలీసులు ఆమె పేరును ఎఫ్ఐఆర్ లో నమోదు చేయలేదని వారు అన్నారు. న్యాయవాదిపై దాడి చేసిన వారిపై చట్టపకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు, ఆనంద్ కుమార్, చిన్నయ్య కృష్ణయ్య , దేవేందర్ రెడ్డి ,హుమయున్ భాష , భరత్ కుమార్ రెడ్డి, రెడ్డి భాష, మిఠాయిగిరి ఖాదర్ బాషా, రవిశంకర్ , నిరంజన్ , వరలక్ష్మి ఖుష్ణుమా, ఖిజర్ అలి ఖాన్ , ఉత్తేజ్ కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఓటర్లకు మే 7 వరకు వేతన:తో కూడిన సెలవు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో కార్మికులుగా పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లకు ఏప్రిల్ 26 మరియు మే 7వ తారీకులలో వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని అన్నమయ్య జిల్లాలోని ప్రైవేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం - 1951 సెక్షన్ 135(బి) ప్రకారం కార్మికులకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ఏప్రిల్ 26న మరియు మే 7న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న కర్ణాటక ఓటర్ల కు ఆయా నియోజకవర్గాల వారీగా సంబంధిత తేదీలలో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఆది తనయుడు చదిపిరాళ్ల సుధీర్ వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవాలని మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి తనయుడు చదిపిరాళ్ల సుధీర్‌రెడ్డి వినతి చేశారు. మంగళవారం ఆయన కూటమి శ్రేణులతో కలిసి ముద్దనూరు మండలం ఉప్పలూరు, కొలవలి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి

తీరని ద్రోహం చేసింది : తులసి రెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలంలో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అపూర్వ స్వాగతం పలికారు. మాజీ రాజ్య సభ సభ్యులు తులసి రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు తదితర కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రాహుకేతువులుగా ధాపురించాయన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు.జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల,అరాచక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిందన్నారు. టిడిపి, జనసేనా, జగన్ పార్టీలు బిజెపికి బానిసలు, కీలుబొమ్మలు అన్నారు. ప్రత్యేక హోదా రావాలన్నా, రాష్ట్రం బాగుపడాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి, టిడిపి, వైకాపా, జనసేన లను ఓడించి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కడప పార్లమెంటుకు షర్మిలా రెడ్డిని, మైదుకూరు అసెంబ్లీ కి గుండ్లకుంట శ్రీరాములును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమర్, ఉత్తన్న, నాగరాజు, వినయ్ ,శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే యువతకు ఉపాధి

విశాలాంధ్ర - మైలవరం : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతోనే యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని కడప టీడీపి ఎంపీ అభ్యర్థి భూపేష్, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డిలు తెలిపారు. మంగళవారం ఉదయం జమ్మలమడుగు పట్టణములోని నాగులకట్ట వీధిలోని వివిధ పార్టీలకు చెందిన మేసా గోపాల్, సురేష్, ప్రతాప్, ప్రభాకర్ మొదలైన వారు కడప టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భూపేష్, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మేసా గోపాల్ తదితరులు మాట్లాడుతూ అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరుగుతుందని అన్నారు.వైసీపీ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధిని విస్మరించిందన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ రెక్కలు విరగగొట్టడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. భూపేష్, ఆదినారాయణ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి:పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: నియోజకవర్గం కేవీపల్లి మండలం మారెళ్ల గ్రామ పంచాయతీ మారెళ్ల కాస్పా, కమిటంవారి పల్లి, అమ్మవారి పల్లి, గొల్లపల్లి,సెడ్డివారిపల్లి, మాదిగపల్లి నందు వైసీపీ యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని చేశారు. జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రా రెడ్డి రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జిల్లా మరియు మండల స్థాయి నాయకులు మహిళలు కార్యకర్తలు పార్టీ శ్రేణులు, పెద్దిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలలో సిబ్బంది పొరపాట్లు చేయకండి

జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్

విశాలాంధ్ర- పీలేరు : ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బంది ఏలాంటి పొరపాట్లు చేయకుండా మద్యం విక్రయించాలని అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం పీలేరు పట్టణం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపో తో పాటు ప్రభుత్వ మద్యం దుఖానాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.సూపర్ వైజర్ లు స్టాకు ను ప్రతి రోజు సరిచూసు కుంటూ ఉంటే షాపులో ఏలాంటి తేడాలు రావని పేర్కొన్నారు. సంబంధిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి,పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జీఎస్‌టిఓ అధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుంకేసులలో కూటమి శ్రేణుల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని టిసుంకేసుల గ్రామంలో మంగళవారం కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ పలువురు తోడుకోడళ్లతో కలిసి ప్రతి గడప వద్దకు వెళ్లి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డిని, ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని వినతి చేశారు. అంతకు ముందు వీరికి గ్రామంలో సాదరస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌ఛార్జి మేకల జగన్‌మోహన్‌రెడ్డి, తెదేపా మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్‌తో పాటు స్థానిక నాయకులు మల్లికార్జునరెడ్డి, ఈశ్వరయ్య, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు మందులు పిచికారి

విశాలాంధ్ర- పీలేరు: దోమవృద్ధి చెందడానికి నేడు అన్ని సీజన్లు అనుకూల మేనని, వీటి నిర్మూలనకు అందరూ బాధ్యత తీసుకోవాలని పీలేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పీలేరు పట్టణ సబ్ జైలు, బాపూజీ నగర్, పద్మావతి నగర్, ఆర్టీసీ బస్టాండు సముదాయం లోని మరుగుదొడ్లు, మురికి కాలువ ప్రాంతాల్లో,దోమల వృద్ధి నిరోధకరైన "మలాథియన్" పౌడర్, (ఐ ఆర్ ఎస్ , ఇండోర్ రెసిడ్యూల్ స్ప్రే) తగు మోతాదులో నీటితో కలిపి, ఇంటి లోపల దోమ నివసించు ప్రాంతంలో పిచ్చికారి చేయడం జరిగిందని మలేరియా వ్యాధిని కలిగించే ఆడ అనాఫిలస్ దోమను అంతం చేయడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని,విద్యా సాగర్ అన్నారు,గతంలో దోమకారక మలేరియా వ్యాధులు రావడం వల్ల ఇక ముందు వ్యాధులు ఈ ప్రాంతం లో పునరావృతం కాకూడదని ఇంటింటా మందు పిచ్చికారి చేయడం జరిగిందని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ మేనేజర్ బాబు నాయక్ పర్యవేక్షకులు కుసుమ ఏఎన్ఎం విజయ కుమారి, లక్ష్మి,రెడ్డిరాణి, సిహెచ్‌ఓలు, ఆయేషా, సౌజన్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పుత్తా చైతన్య రెడ్డి నామినేషన్

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పుత్తా చైతన్య రెడ్డి మంగళవారం తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఆర్ ఓ కు అందజేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాబోయే ఎన్నికలలో పుత్తా చైతన్య రెడ్డి మొదటిసారి ఎన్నికల బరిలో గెలిచారు నామినేషన్ దాఖలు పత్రాలు అందజేశారు. తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆయన సతీమణి సరళమ్మ యువ నాయకులు పుట్ట లక్ష్మీరెడ్డి అభ్యర్థి కృష్ణ చైతన్య సతీమణి లీగల్ అడ్వకేట్ రెడ్డయ్యతో కలిసి నామినేషన్ పత్రం దాఖలా చేశారు స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నామినేషన్ కార్యాలయం వరకు చేరుకున్నారు.

ఓపీఓలకు శిక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో మంగళవారం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓపీఓలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. మాస్టర్ ట్రైనర్స్ వీరికి శిక్షణ ఇచ్చారు. పోలింగ్ సందర్భంగా అనుసరించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల తాహసీల్దార్ సౌజన్య లక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంతో సహా సారా స్వాధీనం - వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర- పీలేరు: ద్విచక్ర వాహనంతో సహా నాటుసారాను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ శ్యాంప్రసాద్, ఎస్ఐ. లక్ష్మీనరసయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు తెలిసిన రహస సమాచారం ప్రకారం జిల్లెళ్ళ మంద పంచాయతీ పెద్ద తండాకు చెందిన ప్రకాష్ నాయక్ తన ద్విచక్ర వాహనంలో సుమారు 30 లీటర్ల నాటు సారాయిని పీలేరుకు అక్రమంగా తరలిస్తుండడాన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేశామని తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది సుధాకర్, గిరిబాబు, రమేష్ పాల్గొన్నారు.

మన బ్రతుకులు మారాలంటే

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి:తనూజారెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: ఒక్క చాన్స్ తో ప్రైవేటు కంపెనీలను తరిమికొట్టి యువతీ యువకులకు భవిష్యత్తు లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కుతో ఇంటికి సాగనంపాలని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి పిలుపునిచ్చారు.పీలేరులోని బండ్ల వంక, సాయిరాం వీధి పలు చోట్ల బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు ప్రవేశ పెట్టనున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. యువతీయువకులకు ఉద్యోగాలు రావాలన్నా, మన బ్రతుకులు మారాలన్నా ,ఆత్మవిశ్వాసం, ప్రజలకు సేవ చేయగలిగే నమ్మకం ఒక విజన్ ఉన్న నిజమైన నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

టిడిపి నుండి వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : దువ్వూరు మండలంలోని వెంకుపల్లె గ్రామ పంచాయతీలో, గత వారం రోజుల క్రితం, వైఎస్ఆర్సీపీ పార్టీ నీ.వీడి, టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది.అవే కుటుంబాలు, మళ్లీ ఈరోజున కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మరియు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు శెట్టిపల్లి రఘు రామి రెడ్డి మరియు నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి సమక్షంలో తిరిగి వైయస్సార్ గూటికి రావడం జరిగినది. గతంలో కొందరు చెప్పిన మాటలు విని, మభ్య పెట్టడం వల్ల,టిడిపి పార్టీలో చేరామని తర్వాత జగనన్న చేసిన సంక్షేమాలు, వారి కుటుంబాలకు అందిన సహాయము ఆలోచించుకొని, మనం చేస్తున్నది చాలా తప్పు అని ఆలోచించి, తిరిగి వైఎస్ఆర్సిపి గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని వారు తమ మనసులోని భావాన్ని వ్యక్తపరచారు. వారు పార్టీలో జాయిన్ కావడానికి దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి మరియు ఆయన తమ్ము దు వైఎస్ ఆర్సిపి యువ నాయకులు కానాల చంద్రహాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలోవైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు.

ప్రచారం నిర్వహించిన నజీర్ అహ్మద్

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పూల నజీర్ సర్వమత ప్రార్థనలు చేసి మంగళవారం 25వ వార్డు లో తన ప్రచారాన్ని ప్రారంభిం చారు. కడప ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిలా రెడ్డిని, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరిచిన ఆరు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెరవేరుస్తామని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో సీపీఐ ప్రొద్దుటూరు కార్యదర్శి రామాంజినేయులు, లాజలు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో విద్యాధరి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర– పులివెందుల : పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో విద్యాధరి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గుణాత్మకమైన విద్యాబోధనతో 2023–24 విద్యాసంవత్సరపు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు 64 కి 64 మంది ఫస్ట్ క్లాస్ లో పాస్ అవడంతో పాటు 588, 585, 582, 579, 579, 579, 578, 574, 572, 571, 565, 564, 563, 561, 560 వంటి అత్యున్నత శ్రేణి మార్కులు సాధించడమే కాకుండా, 580 మార్కులకు పైగా ముగ్గురు విద్యార్థులు, 570 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 550 కి పైగా 27 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 47 మంది, 450 కి పైగా 61మంది విద్యార్థులచే మార్కులు సాధింప చేసి పులివెందుల పట్టణంలో, నియోజకవర్గంలో నాణ్యమైన, స్థిరమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన విద్యా సంస్థ "శ్రీ విద్యాధరి ఐ.ఐ.టీ–ఒలింపియాడ్ స్కూల్" ఇంతటి ఘన విజయాలకు కారణమైన స్థిరమైన అంకిత భావం గల మా ఉపాధ్యాయినీఉపాధ్యాయులకు, శ్రేయోభి లాషులకు విద్యాధరి పాఠశాల సీఈవో భానుప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఉర్దూ పాఠశాల నందు ప్రతిభ చాటిన సమ్మినిషా

విశాలాంధ్ర – రామాపురం : మండలంలోని నీలకంఠరావు పేట ఉర్దూ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న నీలకంఠ రావు పేటకు చెందిన షమ్మినిషా 526 మార్కులు సాధించి ప్రతిభ సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఆ గ్రామ ప్రజలు సమినిషాను అభినందించారు.

జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర– రామాపురం : జగన్ తోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యేలు రమేష్ కుమార్ రెడ్డి మోహన్ రెడ్డిలు అన్నారు. మండలం లోని బండపల్లి పంచాయతీలోని పొత్తుకూరపల్లి నందలూరు వాండ్లపల్లి వెంకట్ రెడ్డి గారి పల్లె హరిజనవాడ తదితర గ్రామాలలో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం శాం తి ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి విషయాలను ప్రతి రాజకీయ నాయకునికి ఉండవలసిన లక్షణాలు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఏ గ్రామంలో చూసినా సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజ్ క్లినిక్ భవనాలను ప్రతి గ్రామాలలో దర్శనమిస్తున్నాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదేనని అవి మరల కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకుంటే సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి ఎంపీ మిథున్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డిక్లాస్ వన్ కాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ డైరెక్టర్ ఆంజనేయులు సుదీప్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి సర్పంచులు.రవి కుమార్ రెడ్డి నాగభూషణ్ రెడ్డి మునీర్ భాష, రఘు. రామంజులు. ఆంజనేయులు. సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు ఆదిరెడ్డి భక్తవత్సల రెడ్డి యోగాంజుల్ రెడ్డి రామచంద్రారెడ్డి వెంకట్రామిరెడ్డి చెన్నారెడ్డి నాగార్జున రెడ్డి మహబూబ్ బాషా కతీఫ్ ఎంపీటీసీలు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహణకు అనుమతులు హర్షదాయకం

విశాలాంధ్ర–గాలివీడు: 2024–25 అకాడమీ సంవత్సరానికి గాను గాలివీడు మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతుల నిర్వహణకు అనుమతులు మంజూరు చెయ్యడం హర్షదాయకమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మె ల్యే శ్రీకాంత్ రెడ్డి కృషితో నిరుపేద విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. ఇప్పటికే బాలికలకు కేజీబీవీ లో ఇంటర్ తరగతులు నిర్వహిస్తుండగా, నిరుపేద విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బాల బాలి కలకు ఇంటర్ (కో ఎడ్యుకేషన్) తరగతుల నిర్వహణకు అనుమ తులు మంజూరు చెయ్యడం శుభపరిణామం అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్ మాట్లాడుతూ ఎంపిసి, బైపీసి, సిఈసీ గ్రూపుల్లో ఒక్కక్క గ్రూపులో 40 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

ఆది అంటే అభివృద్ధి-భూపేష్ అంటే భవిష్యత్తు

విశాలాంధ్ర–కొండాపురం: మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్‌డీఏ కూటమిలో భాగంగా జమ్మలమడుగు అసెంబ్లీ నుండి బీజేపి తరపున ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ నెండి భూపేష్ రెడ్డి పోటీ చేస్తున్నారని అసెంబ్లీ అభ్యర్థికి కమలం పుష్పం గుర్తుకు, పార్లమెంట్ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని రేగడిపల్లె, వెంకటాపురం, బ్రాహ్మణ పల్లి తదితర గ్రామాల్లో కూటమి తరపున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500, ప్రతి ఇంటికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేస్తారని, రైతు కుటుంబానికి ప్రతి సంవత్సరం 20వేలు, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15వేలు అందిస్తామని, పింఛన్ 4వేలు అందచేస్తామని వివరిం చారు. ఆది అంటే అభివృద్ధి– భూపేష్ అంటే భవిష్యత్తు అనే నినాదంతో ప్రతి నాయకులు, కార్యకర్తలు 20రోజులు ప్రజల్లోనే ఉండి గతంలో మన హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, పి.వి నరసింహారెడ్డి, రమణరెడ్డి, మాధవరెడ్డి, చామలూరు సర్పంచ్ రాఘవేంద్రారెడ్డి, మిట్టా రామాంజుల్ రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, గోరుశెట్టిబాబు, చామల పద్మజ, డీలర్ నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే మెగా డియస్సి

టీడీపి ఎంపీ అభ్యర్థి భూపేష్

విశాలాంధ్ర –మైలవరం : టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రములో ఖాళీగా వున్నా ఉపాధ్యాయ పోస్టులను మెగా డియస్సి ద్వారా పోస్టుల భర్తీకి టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని కడప పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి భూపేష్ జమ్ములమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లోని శేఖర్ యాదవ్ తో పాటు దాదాపు 100 కుటుంబాలు భూపేష్, ఆది ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా భూపేష్, ఆదినారాయణ రెడ్డిలు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత సీఎం జగన్ కె చెందుతుందని ఎద్దేవా చేశారు. అధిక వర్షాలతో రైతులు నష్టపోయినప్పటి ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా రైతుల కన్నీటికి కారణం సీఎం జగన్ నే నని రానున్న ఎన్నికలలో ప్రజలందరు జగన్ కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా వున్నారని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి భూపేష్ కు సైకిల్ గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని టీడీపీ నేతలు మల్లెల గురివిరెడ్డి, రాజారెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి, శేఖర్ యాదవ్, నిలికంఠ రెడ్డి,పాపిరెడ్డి వేపలకు బాలరాజు యాదవ్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

41వ వార్డులో వరద ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 41వ వార్డులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బోగా బాల వీరయ్య, అంజి, సిద్దయ్య, వద్దిబాలుడు, నాగార్జున, చిన్నవీరయ్య, నాగయ్య, మురళీ, రాము, సుబ్బిరెడ్డి, పాల్గొన్నారు.

నలుగురు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల అసెంబ్లీ స్థానానికి సంబంధించి మంగళవారం నలుగురు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ల అభ్యర్థుల వివరాలను ఆయన వెల్లడించారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌పార్టీ తరుపున కర్ణ రమేష్ కుమార్ రెడ్డి. భారత చైతన్య యోజనా పార్టీ తరుపున సూర్యనిర్మల, సూర్యమధుసూదనయాదవ్, టీడీపీ అభ్యర్థిగా బిటెక్ రవి తరపున వారి తమ్ముడు జోగి రెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.

అద్భుత ఫలితాలు సాధించిన ఉషాకిరణ్

విశాలాంధ్ర–వేంపల్లె: పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల అద్భుత ఫలితాలు సాధించిందని కరస్పాండెంట్ బి. ఎస్. రమణా రెడ్డి తెలియజేశారు. 114 మంది పరీక్షలకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు. 580 కి పైగా మార్కులు పది మంది విద్యార్థులు సాధించారు. కల్లూరు మనోజ్ఞ 588 మార్కులు, వి. జన్విత 585, ఎం. తనుశ్రీ 584, సి, భవిత 584 మార్కులు సాధించారని ఆయన తెలియజేశారు.500 కు పైగా మార్కులు 86 మంది విద్యార్థులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.